క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి



గాండ్లపెంటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గాండ్లపెంట: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలను కోరారు. మండల కేంద్రంలో రెండో రోజూ సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు పాత క్వార్టర్స్, జామీయా మసీదు, రామస్వామి ఆలయం, జీనులకుంట రోడ్డు ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జేసీఎస్ కన్వీనర్, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, మాజీ సర్పంచ్‌లు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి కొనసాగుతున్న వలసలు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో తోపుదుర్తి రాజశేఖరెడ్డి

చెన్నేకొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీలోకి చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో ముష్టికోవెలకు చెందిన తలారి శ్రీరాములు, తలారి లక్ష్మీదేవి, ఎల్.చిన్నరామన్న, ఎల్.చిన్నిక్రిష్ణ, కమ్మర బాబు, హరియాన్ చెరువుకు చెందిన కత్తే వన్నూరప్ప ఉన్నారు. వీరికి తోపుదుర్తి రాజశేఖరెడ్డి వైఎస్సార్ సీపీ పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.గోవిందరెడ్డి, కన్వీనర్ నర్సిరెడ్డి, శ్రీనాథ్, గోపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.

1 నుంచి సమ్మర్ క్రికెట్ కోచింగ్

బత్తలపల్లి: వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని ఆర్డీటీ ఆధ్వర్యంలో క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు బత్తలపల్లి ఆర్డీటి క్రికెట్ కోచ్ జయరాం తెలిపారు. సోమవారం బత్తలపల్లి ఆర్డీటీ క్రీడా మైదానంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బత్తలపల్లి ఆర్డీటి క్రీడా మైదానంలో క్రికెట్ శిక్షణ శిబిరాన్ని మే 1 నుంచి 21 వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహిస్తామన్నారు. బత్తలపల్లి పరిసర ప్రాంతాల్లోని ఆసక్తి కలిగిన 8 నుంచి 18 ఏళ్ల వయస్సులోపు బాల, బాలికలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 8886434468, 7780108558 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం



సీఆర్ పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తనకల్లు: జగనన్నతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్ అన్నారు. సీఆర్ పల్లి పంచాయితీ పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన అందించారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి ఓయ శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలుపించుకుందామని పేర్కొన్నారు. మైనార్టీ నేతలు సాదత్ అలీఖాన్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ చాంద్‌బాషా, ఏడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, భక్తవత్సల రెడ్డి, సంజీవురెడ్డి దేశాయి, బీఎస్ తబ్రేజ్, బీఎస్ కలాం, లక్ష్మీనారాయణరెడ్డి, లాయర్ ఫైజుల్లా, శ్రీకంఠారెడ్డి, మాధవరెడ్డి, సునీల్, రామమోహన్‌రెడ్డి, చంద్రమోహన్, రాజశేఖర్, రామ్‌దేశాయ్,చిదానందరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు

ముదిగుబ్బ: మండల కేంద్రం సమీపంలోని బీఎస్ఎన్ఎల్ టవర్ వద్ద సోమవారం ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాండ్లవారిపల్లికి చెందిన లక్ష్మీనారాయణ గాయపడ్డాడు. స్థానికులు అతడిని 108లో బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

కేతిరెడ్డికే చేనేతల సంపూర్ణ మద్దతు

- నేసేపేటలో కేతిరెడ్డి ప్రచారానికి అద్భుత స్పందన
- పూల వర్షంతో స్వాగతం పలికిన చేనేతలు, వ్యాపారులు
- నేసేపేట చరిత్రలో వ్యాపారులంతా ప్రచారంలో పాల్గొనడం ఇదే ప్రథమం



నేసేపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పట్టుచీరలకు ప్రధాన కేంద్రమైన ధర్మవరంలోని నేసేపేటలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి చేనేతలు, వ్యాపారులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి మద్దతుగా వ్యాపారులు వైఎస్సార్‌సీపీ తరఫున ప్రచారంలో పాల్గొనడం నేసేపేట చరిత్రలో ఇదే ప్రథమం. సోమవారం స్థానిక నేసేపేటలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రతి ఒక్కరినీ అభ్యర్థించారు. దారి పొడవునా శాలువాలతో సత్కరిస్తూ, గజమాలలు వేస్తూ చేనేతలు అభిమానం చాటుకున్నారు. అంతకుముందు చేనేతల ఆరాధ్యదైవం శాంతకళా చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో కేతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావడమే తన జీవిత లక్ష్యమన్నారు. చేనేత వ్యాపారులకు ఏ ఇబ్బంది కలిగిన వెంటనే స్పందించే వ్యక్తి తాను మాత్రమేనన్నారు. గతంలో విజయవాడలో ధర్మవరం వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తూ దురదష్టకర సంఘటన జరిగితే తాను అక్కడ పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వాట్సాప్‌లో ఫిర్యాదు చేసి నిందితులపై చర్యలు తీసుకునేలా చొరవతీసుకున్నామని గుర్తు చేశారు. ధర్మవరంలో టీడీపీ హయాంలో వ్యాపారులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. టీడీపీ నాయకుల దందాలు, సెటిల్‌మెంట్‌లతో పట్టు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో వ్యాపారులు ఎంతో ప్రశాంతంగా వ్యాపారం చేసుకుంటున్నారన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించింది తమ ప్రభుత్వమేనన్నారు. ధర్మవరం పట్టుచీర అంటే ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చర్యలు చేపడతామన్నారు.

జోలెపట్టి సాయం అందించాం.

టీడీపీ ప్రభుత్వంలో చేనేత రంగం సంక్షోభంతో నేతన్నలు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడితే ఇదే నేసేపేటలో తాను జోలెపట్టి యాచించి వ్యాపారుల సాయంతో బాధిత కుటుంబాలకు రూ.25 లక్షలకు పైగా 37 కుటుంబాలకు అందించి అండగా నిలిచామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆ తర్వాత జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ హయాంలో ఆత్మహత్య చేసుకున్న నేతన్నల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున 64మందికి పైగా సాయం అందించామన్నారు. నేతన్ననేస్తం పథకం ద్వారా చేనేత కార్మికులకు మగ్గం ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.24వేలు చొప్పున 5ఏళ్లలో 1.20లక్షల సాయం అందించామన్నారు. ప్రస్తుత మేనిఫెస్టోలో కూడా నేతన్న నేస్తం పథకాన్ని కొనసాగిస్తామని జగనన్న ప్రకటించారని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. పట్టణానికి చెందిన చేనేత నాయకులు, నేసేపేటలోని వ్యాపారులు, చేనేత ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టండి

ధర్మవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం తుమ్మల, మల్లేనిపల్లిలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా ఉన్నత పదవులలో కూర్చో పెట్టిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. ఇప్పటి వరకు ప్రజలకు పథకాలతో చేసిన మంచిని, మేలును దృష్టిలో ఉంచుకొని మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలకే అందించారన్నారు. గ్రామాల్లో నీరు–చెట్టు పథకం కింద రూ.కోట్ల ప్రభుత్వ సొమ్మును స్వాహా చేశారన్నారు. మే 13న జరిగే పోలింగ్ రోజున రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకు తనతో పాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైస్ ఎంపీపీలు ప్రతాప్‌రెడ్డి, పాటిల్ చెన్నక్రిష్ణా రెడ్డి, మండల ఇన్‌చార్జ్ చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ రామయ్య, సచివాలయాల కన్వీనర్ పోతుకుంట శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ పోతిరెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు నరసింహులు మాజీ సర్పంచ్‌లు మధుసూదన్ రెడ్డి, జితేంద్రరెడ్డి, సంగాలప్ప, సర్పంచ్‌లు సురేష్ రెడ్డి, ఓబిరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు దివాకర్‌రెడ్డి, సహదేవరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, బయపరెడ్డి, చల్లం గోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, ఎం.చెన్నారెడ్డి, ఎం.చంద్రశేఖర్‌రెడ్డి,బి.రవీంద్రారెడ్డి, చల్లం గోవిందరెడ్డి, హనుమంతరెడ్డి, మల్లేనిపల్లి భాస్కర్, నాగేంద్ర, ప్రతాప్‌రెడ్డి, అప్పిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, హరి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రచారం

తాడిమర్రి: పుల్లానారాయణపల్లి, భీమరాయునిపేట గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు పుల్లానారాయణపల్లి నుంచి ప్రారంభమవుతుందని, పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

కేతిరెడ్డిని మరోసారి గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం అర్బన్: ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించాలని ప్రతిఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సుప్రియ కోరారు. పట్టణంలోని 37వవార్డులో సోమవారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని, ధర్మవరంలో కేతిరెడ్డి ఎమ్మెల్యే కావాలన్నారు. ప్రతిఒక్కరూ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, రమాదేవి, నాయకులు చందమూరి రాజగోపాల్‌రెడ్డి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మక్బూల్‌ను ఆశీర్వదించండి



ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్ దిల్షాద్ పర్వీన్

కదిరి అర్బన్: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను ఆశీర్వదించాలని ఆయన సతీమణి బీఎస్ దిల్షాద్ పర్వీన్ ప్రజలను కోరారు. సోమవారం ఆమె కుమ్మరవాండ్లపల్లి మౌజిన్ క్వార్టర్స్‌లో ప్రచారం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుందామని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మక్బూల్‌తోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, సీనియర్ నాయకులు బత్తల ఆదినారాయణ, ఎహసాన్ పాల్గొన్నారు.

50 రజక కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న రజక కుటుంబాలు



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: మండల కేంద్రానికి 50 రజక కుటుంబాలు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం ధర్మవరంలోని ఎమ్మెల్యే కేతిరెడ్డి స్వగృహంలో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు కోటి సురేష్‌కుమార్, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి ఆధ్వర్యంలో వారు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తమకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. పలువురికి ఇంటి స్థలాలు, జగనన్న చేదోడు కింద రజకులకు రూ.10 వేలు ఆర్థిక సాయం పొందినట్లు వివరించారు. జగనన్న చేపట్టిన సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరాలని నిర్ణయించుకుని వచ్చి చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో శ్రీరాములు, నారాయణస్వామి, నాగేష్, తిరుపాలు, రామాంజనేయులు, సత్యప్ప, గంగాద్రీ, శ్రీనివాసులు, నాగేంద్ర, ఎస్.నాగేంద్ర, మంజు, రామకృష్ణ, వెంకటరాముడు, రమణ, రాము, కాశప్ప, ఆనందు, నాగభూషణ, మల్లిఖార్జున, రవి, కంబగిరి, పోతులయ్య, వెంకటనారాయణ, శేఖర్, ఓబుళపతి, హర్షవర్ధన్, రాహుల్, బ్రహ్మయ్య, లక్ష్మణ్, రాము, సురేష్, ఆదెప్ప, ఫోటో ఆనందు, రమేష్, నరసింహులు, నాగభూషణ, ప్రసాద్, గోవర్ధన్, డ్రైవర్ రమేష్, మంజునాథ్, ఆంజనేయులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, సహకార సంఘం డైరెక్టర్ ఈడిగ కాశప్ప, నాయకులు బిల్లే సూరీ, యోగానంద ఆచారీ, జిక్రీయా, హాసన్, చర్మాల సురేష్, లోకేష్, మునలప్ప, మందల నారాయణ, కమతం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ముదిగుబ్బ: బండ్లపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాల వారు సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే కండువా వేసి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో ఎర్రప్ప, శ్రీరాములు, నారాయణస్వామి, ఆదినారాయణ, చిన్న నారాయణ, పెద్ద మస్తాన్, దనాంజనేయులు తదితరులు ఉన్నారు.

కేతిరెడ్డి కోసం ముస్లింల ప్రచారం



ఇంటింటా ప్రచారం చేస్తున్న ముస్లింలు

ముదిగుబ్బ: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముదిగుబ్బకు చెందిన ముస్లింలు ప్రజలను కోరారు. ముదిగుబ్బలోని గేటు కొట్టాలలో సోమవారం ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమీర్ బాషా షేక్, చాంద్‌బాషా, సుభహాన్, మైనార్టీ నాయకులు సాధిక్, కొత్తపేట హిద్దూ, ఎక్బల్, అతావుల్లా, నబీరసూల్, వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్, రామకృష్ణ, లోకేశ్వర్‌రెడ్డి, చంద్రాయుడు, అజార్, ముస్కీన్, కాలబాషా, హబీబ్, అల్లాబకాష్, చాంద్‌బాషా, సలీమ్, శ్రావణ్‌కుమార్, ఎల్ఐసీ రామాంజి పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాల్లోకే పింఛన్ సొమ్ము

కనగానపల్లి: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సామాజిక భద్రత పింఛన్ డబ్బును పింఛన్‌దారుల బ్యాంకు ఖాతాల్లోకే జమ చేస్తున్నట్లు ఎంపీడీఓ వెంగన్న సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు మే, జూన్ నెలల్లో పింఛన్ డబ్బును పింఛన్‌దారుల బ్యాంకు ఖాతాల్లోకి గాని లేదా సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా ఇంటికే వెళ్లి ఇవ్వాలని రాష్ట్ర ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ మేరకు మండలంలోని 6,403 పింఛన్లలో ఆధార్‌తో బ్యాంకు ఖాతా లింక్ ఉన్న 4,500 మందికి మే నెల 1వ తేదీన బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తామన్నారు.

మిగిలిన 1,903 మందిలోని వికలాంగులు, మంచానికే పరిమితమైన వారికి నేరుగా ఇంటి వద్దకే వెళ్లి సొమ్ము అందజేయడం జరుగుతుందన్నారు. పింఛన్‌దారులు డబ్బు కోసం సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్దకు రావొద్దని ఎంపీడీఓ సూచించారు.

జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందాం



ప్రచారంలో భాగంగా నడింపల్లిలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నల్లచెరువు: రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా జనరంజక పాలనను అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైఎస్సార్‌సీపీ కదిరి ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తల వెంకటరమణ ప్రజలను కోరారు. గొర్లవాండ్లపల్లి, గోరంట్లవారిపల్లి, నడింపల్లి, సుబ్బరాయునిపల్లి, నల్లజోడువారిపల్లిలో జెడ్పీటీసీ బసిరెడ్డి అనిత, విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీ హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి కోరారు. ఈసందర్భంగా గ్రామంలోని బీజేపీ నాయకులు గంగాద్రి,బావయ్య నాయకుల సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, సర్పంచ్ బికారిసాబ్, జేసీఎస్ మండల కన్వీనర్ షమీవుల్లా, టెంపుల్ చైర్మన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ యూసుఫ్, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు నజీర్,రఫి, కరీంఖాన్, బావాఖాన్,ఆలీ, శివారెడ్డి, కేశవరెడ్డి, సుధాకర్ రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ మధుసూదన్, దామోదర్‌రెడ్డి, వెంకటరెడ్డి, అక్కులరెడ్డి, చాంద్ బాష, కేశవరెడ్డి, యనమల వెంకటరమణ, హరి, వివేకానందరెడ్డి, మహబూబ్ బాష, రామజనేయులు, కల్లిపల్లి శ్రీనివాసులు, హైటెక్ రమణ నాయక్, సోమిరెడ్డి, వై రమణారెడ్డి, శేఖర్‌రెడ్డి, బాబూరెడ్డి, నవాజ్, అక్బర్, హరి, పోలీస్ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మితే బాధలు తప్పవు



కాలేపల్లి క్వార్టర్స్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మక్బూల్ అహ్మద్



బీఎస్ మక్బూల్ అహ్మద్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

కదిరి అర్బన్: చంద్రబాబునాయుడు మోసాపూరిత హామీలను నమ్మితే ఐదేళ్లు బాధలు పడాల్సి వస్తుందని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ప్రజలకు తెలియజేశారు. మొటుకుపల్లి పంచాయితీలో ఆయన ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర బాస్కర్‌రెడ్డి, కదిరి ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా, సీనియర్ నాయకులు టీఎం మైనోద్దీన్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మక్బూల్ మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని హామీలతో చంద్రబాబు ప్రజల ముందుకొస్తున్నారన్నారు. బాబు మాటలు, ఆయన మేనిఫెస్టోను నమ్మి ప్రజలు ఓటేస్తే ఐదేళ్లు బాధపడాల్సి వస్తుందన్నారు. చంద్రబాబులా ఆచరణ సాధ్యం కాని హామీలను జగనన్న ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రజలకు ఎంత వీలైతే అంత మంచి చేసేలా ముఖ్యమంత్రి మేనిఫెస్టో ప్రకటించారని గుర్తు చేశారు. నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, నాయకులు రాంప్రసాద్, లీగల్ సెల్ జోనల్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రణీత్‌రెడ్డి, మణికంఠనాయక్, ప్రభాకర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సంపంగి గోవర్ధన్, లోకేష్‌యాదవ్, మండలకన్వీనర్ ప్రకాష్, సుధీర్‌రెడ్డి, ఎస్టీ సెల్ నేత కృష్ణానాయక్, ఇర్ఫాన్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు 2019లోనే చరమగీతం

కదిరి టౌన్: చంద్రబాబు అరాచక పాలనకు 2019లోనే ప్రజలు చరమగీతం పాడారని, ఇక టీడీపీని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించరని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం కదిరి మున్సిపల్ పరిధిలోని 35 వార్డు ఎర్రగుంటపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు గ్రామస్తులు, నాయకులు గజమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రిగా రావాలన్నారు. హామీలు అమలు గురించి టీడీపీ నాయకులు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయని ప్రజలే నవ్వుకుంటున్నారన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో పేదలకు ఫలానా మంచి చేశామని చెప్పుకోవడానికి ఒక పథకమైనా ఉందా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామిలు అమలు చేయడం చేతకాక మేనిఫెస్టోని మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు. మాట తప్పితే ఓటు వేయద్దని చెప్పిన దమ్మున్న నాయకుడు జగనన్న అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, మున్సిపల్ చైర్మన్ పరికి నజీమున్నీసా సాధిక్, వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ యువనాయకుడు ప్రణీత్‌రెడ్డి, జెడ్పీటీసీ రాధాబాయ్, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లోకేశ్వర్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ గోపాలక్రిష్ణ, కౌన్సిలర్ మురళి, నాయకులు నాగేంద్ర, అశోక్ నాయుడు, గిరిధర్, శ్రీనివాసులు, సర్పంచు రాము, ఎంపీటీసీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం బరిలో 15 మంది అభ్యర్థులు

ధర్మవరం అర్బన్ : ధర్మవరం నియోజకవర్గ ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు ఉన్నారని రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణకు ఏ అభ్యర్థి రాలేదని దీంతో మొత్తం నామినేషన్లు 18 మంది దాఖలు చేయగా అందులో ముగ్గురిని తిరస్కరించామన్నారు. వైఎస్సార్‌సీపీ తరఫున కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బీజేపీ సత్యకుమార్ యాదవ్, కాంగ్రెస్ రంగన అశ్వర్థనారాయణ, బీఎస్పీ సాకే వినయ్‌కుమార్, జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ దారా శంకర్, నవతరం పార్టీ షేక్ ఆయాజ్, స్వతంత్ర అభ్యర్థులుగా ఇలియాజ్ అహ్మద్ సయ్యద్, ఈశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణ, కవిత, ధనుంజయ, బిల్లే నరేంద్ర, బీరే సోమశేఖర్, రవీంద్రరెడ్డి, శ్రీనివాసులు నాయక్ ఉన్నారని ఆయన వివరించారు.

కనగానపల్లి: రాప్తాడు నియోజకవర్గం నుంచి 13 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో నిలిచారు. సోమవారం సాయంత్రం ఆర్వో వసంతకుమార్ రాప్తాడు అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. రాజకీయ పార్టీల నుంచి ఏడుగురు, స్వతంత్ర అభ్యర్థులు మరో ఆరుగురు పోటీలో ఉన్నట్లు తెలిపారు. వీరిలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ, కాంగ్రెస్, బీఎస్పీ, ఆల్ ఇండియా కిసాన్ జనతా, జై భీం రావు, నవతరం పార్టీలకు చెందిన అభ్యర్థులతోపాటు మరో ముగ్గురు స్వతంత్రులు ఉన్నారు.

వలస కూలీ మృతి

కదిరి అర్బన్: బోడేనాయక్‌తండాకు చెందిన సీతమ్మ(65) సోమవారం ఉదయం కేరళలోని కన్యాకుమారి జిల్లాలో మృతి చెందింది. సీతమ్మ కొంతకాలంగా కేరళకు వలసవెళ్లి కూలిపనులు చేసుకుని జీవిస్తుండేది. అక్కడ అనారోగ్యానికి గురై మృతి చెందింది. సీతమ్మ మృతి పట్ల ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్ సంతాపం వ్యక్తం చేశారు.

అనారోగ్యంతో ఆర్టీసీ డ్రైవర్ మృతి

కదిరి అర్బన్: కదిరి ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న నాగిరెడ్డి(47) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. కొంతకాలంగా డయాబెటిసీతో బాధపడుతుండేవారు. మృతుని స్వగ్రామం కడప జిల్లా చక్రాయపేట మండలం. భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అంత్యక్రియలల కోసం అధికారులు మృతుడి కుటుంబ సభ్యులకు రూ.15 వేలు నగదును అందజేశారు. నాగిరెడ్డి మృతికి డీఎం మైనోద్దీన్, అసిస్టెంట్ డీఎంలు హరిత, హరిమోహన్, నాయకులు బైరిశెట్టి, ఎన్వీరమణ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన దివాకర్ ఇంట్లో సోమవారం పోలీసులు రూ.30 వేలు విలువ చేసే కర్ణాటక మద్యం పట్టుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసినట్లు సెల్ సీఐ గురుప్రసాద్ తెలిపారు.